ANDHRA BHOOMI ( TELUGU )

ఆంధ్రభూమి

# నేటినుంచి నోని రీసెర్చ్ -2006 సింపోజియం

బంజారాహిల్స్, అక్టోబర్ 6: చక్కని పోషక విలువలతోపాటు ఔషధ గుణాలెన్నో కలిగివున్న రామ సీతాఫలం (నోని)పై అంతర్జాతీయంగా జరుగుతోన్న పరిశోధనలను వివరించేందుకు శనివారంనుంచి సింపోజియాన్ని నిర్వహిస్తున్నట్టు వరల్డ్ నోని రీసెర్చ్ ఫౌండేషన్ (డబ్ల్యుఎన్ఆర్ఎఫ్) ప్రతినిధులు డాక్టర్ జె సుబ్రమణి, డాక్టర్ సతీషకుమార్‌లు చెప్పారు. శుక్రవారం తాజ్‌బంజారాలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సింపోజియం వివరాలను వెల్లడించారు. వేల సంవత్సరాల కిందట నోని ఫలాలను దైవప్రసాదంగా భావించేవారని, ఇందుకోసం దేవాలయాల్లో నోని చెట్లు నాటేవారన్నారు.

కాలక్రమంలో నోని చెట్లు నిర్లక్ష్యానికి గురవడంతో వాటి ప్రాధాన్యత తగ్గిపోయిందన్నారు. అయితే పలు ప్రపంచదేశాలు నోని గుణాలను గుర్తించి వాటిపై పరిశోధనలు ప్రారంభించాయన్నారు. మధుమేహం, రక్తపోటు, కేన్సర్ వ్యాధుల నివారణలో 'నోని' ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అయితే నోనిని ఆహారంగా పరిగణించాలే తప్ప ఔషధంగా భావించరాదని అన్నారు. నోనిపై గత మూడేళ్ళుగా జరుగుతోన్న పరిశోధనలను వివరించేందుకు శని, ఆదివారాల్లో తాజ్ బంజారాలో సింపోజియాన్ని ఏర్పాటు చేశామన్నారు. దేశంలోని ఐదు ప్రముఖ వ్యవసాయ విశ్వవిద్యాలయాలకు చెందిన వైస్‌చాన్స్‌లర్లు, పరిశోధకులు సింపోజియంలో పాల్గొంటున్నట్టు వారు వివరించారు.